# సినేమా కత!

## గుడిమెట్ల గోపాలకృష్ణ

### మినీ కథ

ఒకేసారి మూడు సినిమాలు తీద్దామనుకున్న నిర్మాత శ్రీ సినిమావాళ్ళ గారికి అతనికి తెలిసిన డైరెక్టర్ ఈ ఫస్ట్ క్లాస్ కథ రెడీ సినిమా తయారైన పైనం కావల్సినవి కథా పకీమా:

ఒకే అందమైన చిన్న పాప: లీద. మిడిల్. హైక్లాసు మూడు రకాల బట్టలు. ఒకే షేప్ షేస్ పాపకి పైమూడు తరగతులను బట్టి హేట్స్ మారుతాయి

పాపకి తల్లి, తండ్రి: లీద, మిడిల్, హైక్లాసు బూట్లు సూట్లు, చెప్పులు. డ్రైలు, కాలాలు వార్లు. సైకిళ్లు సెంటిమెంట్లు, వగైరా.

అందమైన హీరోయిన్: మూడు సినిమాలకు ఒకే షేప్, ఒకే డ్రస్సు, అయితే ఒక సినిమాలో మేక, వరో సినిమాలో బొచ్చు కుక్క, మరో సినిమాలో పిల్లిహీరోయిన్ క్లోజ్ ఫ్రెండ్స్. సినిమాలో క్లోజ్ చేయిసాపండే ఎంతో మంచి ఫ్రెగా తమ మేకల, కుక్కల పిల్లుల ఫోటోలతో అప్లయి చేశారు.

హీరో: లీద, మిడిల్. హైక్లాసు ఇక్కడ నిర్మాత ఖర్చు తక్కువ కావాలని ఒకే టైపు మేకప్తో అన్ని సినిమాల్ని లాగించేశాడు.

లొకేషన్స్: మూడు ముచ్చటైన ఆంధ్ర పల్లెటూళ్లు

మూడు కథలు:

హీరోయిన్కి కథతో సంబంధం:

1. పెళ్ళికాకుండా హీరోయిన్కి ప్రెగ్నెన్సీ
2. పెళ్ళయ్యాక ప్రెగ్నెన్సీ.
3. పెళ్ళికాదు. (పిల్లల్ని పెంచుకోవాలని వుంటుంది)

హీరో కథ:

1. ఉద్యోగం దొరకక వ్యాపారం చేస్తాడు యూనియన్ లీడరు. కష్టపడి పేరు సంపాదిస్తాడు. పై హీరోయిన్స్లో నచ్చిన హీరోయిన్ బట్టి కథ ట్విస్టు.
2. జనరల్ మేనేజరు: కార్లు, షికార్లు, గర్ల్ ఫ్రెండ్స్ (ఎక్స్ట్రా బోల్డింటిమేం అతి చౌకలో దొరుకుతారు) డ్యూయెట్లు. ఆగని సంపాదనలు స్లైప్స్ తర్వాత దేవదాసు... పై హీరోయిన్లలో నచ్చిన హీరోయిన్ కథనుబట్టి హీరో కథలో "ట్విస్టు".
3. అందాలు అనుభవించి అనుభవాలు గడించి సోఫర్, ఫిలాసఫర్ అన్నీ అయిపోయి జీవితాన్ని ఎంతో డీప్గా స్టడీ చేసి సంఘాన్ని మారమని ఎడ్వయిజ్ ఇచ్చేసి సినిమా అయిపోయిందో లేదో తెలీని సస్పెన్సులో ముగింపు... ఏమిటి లేక పది రీళ్ళు చాలు

వరా: పై హీరో, హీరోయిన్ల మేచింగ్ నిర్మాత ఇష్టం.

భాషలు: తెలుగు, తమిళ, కన్నడ భాష లొచ్చిన వాళ్ళే అందరూ కావటాన అనుకున్న మూడు సినిమాలు తయారైనవి తొమ్మిది

కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, డైరెక్టరు లేకు. మినిమమ్ బడ్జెట్ కాబట్టి రచయిత పుర్నా లేనట్లే ప్రకటించి నిర్మాత, రచయిత డైరెక్టరు ఒకడే అయిపోయేడు.

క్లబ్ డ్యాన్సరు: చమక్ చమక్ డాన్సరు ఒక్కరే $3\times3\times3=27$. సెక్స్ అండ్ స్లేంగ్ సాంగ్స్‌కి కాంటాక్టు తీసుకుంది

నిర్మాత ఎవరికీ చెప్పని నిజం: ఆంధ్ర దేశంలో వేల పెద్దగ సినిమాకోసం ఆశిగ వయసులవాళ్ళు పెయికళ్ళతో ఎదురు చూస్తున్న తరుణంలో కొత్తవాళ్ళను ప్రోత్సహించినట్లు వుండి, డబ్బు ఇవ్వక్కర్లేదని సినిమాలు తీసి తన పంకు బేలెన్సు ఇంప్రూవ్ చేసుకున్నాడు శ్రీ సినిమావాళ్ళ.

సినిమాకథ నీతి: ఒకేసారి ఇన్ని సినిమాలు తీసి రిలీజ్ చేస్తున్న శ్రీ సినిమావాళ్ళ లాంటివారి సినిమాలు చూసి ఒకేసారి మీ ఒళ్లు, పర్సు గుల్ల చేసుకోవద్దు.



# చేతివెన్నముద్ద

## —వాకాటి

ఆలిచిప్పలు ఎన్నో వుంటాయి
అందులో కొన్నే ముత్యాలను కంటాయి.
పురుషులు కోట్ల కొలది వుంటారు
వారిలో పురుషోత్తములుగా కొందరే —
అవుతారు.

మానవజాతి, నడిచి వచ్చిన చరిత్ర దారులన్నిటిని చదివితే — ఆయా కాలాలలో - అప్పటి - అవసరాలనుబట్టి మహానుభావులు అవతరించి తమ కర్తవ్యం నిర్వర్తించి, తమ ముందు తరాలకు కొంతమేర దారి నిర్మించి, వెలుగు చూపించి అంతర్థానం అవుతారేమో నన్పిస్తుంది.

ఈ యదార్థాన్నే - "ధర్మానికి ఆటంకం ఏర్పడినపుడల్లా నన్ను నేను సృజించుకుంటాను." అన్న గీత వాక్యంగా చెప్పి వుంటారని అర్థం చేసుకోవచ్చు.

ఆ విధంగా వివిధ యుగాలలో అవతార మెత్తిన పురుషోత్తములందరూ మనందరి లాగానే వుంటూనే మనకన్న భిన్నంగా వుంటారు. మనందరి మధ్య వర్తమానంలో మసలుతూనే భవిష్యత్తును స్పష్టంగా చూడగల్గుతారు: మనకు గందరగోళంగా అన్పించే పరిస్థితుల కారు మబ్బులను వారి ఆలోచనతో, దృష్టితో, మందలింపుతో, ఆదర్శంతో పటాపంచలు చేసి వెలుగు బాటలువేసి పెడతారా మేలి రకపు మేస్త్రీలు.

వారి జీవితాల చీకటి వెలుగులు వారి వ్యక్తిత్వంలోని ఇంద్రధనస్సులు. వారి మాటలు, చేతలు - పరిశీలిస్తే 'మనలాటి మానవ మాత్రులేనా వీరు?' అన్న ఆశ్చర్యం కల్గుతుంది.

o o o

అప్పట్లో అక్కడి న్యాయస్థానానికి భవంతి అంటూ ఏదీ లేదు. కర్రచెక్కలతో నిర్మించిన 'షెడ్' లాటిదే న్యాయస్థానం. అక్కడికి న్యాయమూర్తి, ఆయన వెనకాలే లాయర్లూ వాళ్లూ గుర్రాలమీద వచ్చేవారు.

ఒకరోజు దారిమధ్యలో ఒక చెట్టునీడను కాస్సేపు ఆగారు వాళ్ళు. 'అతడు' కనపడ లేదు. "ఏడీ మనవాడు?" అని కలవరపడ్డారు.

# అమెరికా రెండుముక్కలు కాకుండా కాపాడి, కోట్లాది నీగ్రో బానిసలకు విముక్తి కలిగించిన అబ్రహాం లింకన్